




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

బుధవారం । 20 । మార్చి । 2026


# వేగవంతంగా భూసేకరణ

- పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయండి
- సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం
- పెండింగ్ బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వం సిద్ధం
- పాలమూరు ఉమ్మడి జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలకు సూచించిన ముఖ్యమంత్రి
- లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు గురించి ప్రస్తావించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- సీఎంకు స్వయంగా ధన్యవాదాలు తెలిపిన "వీర్లపల్లి శంకర్"

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:** పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ దగ్గరుండి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు జిల్లా మంత్రులకు ఎమ్మెల్యేలకు స్వయంగా సూచించారు. మంగళవారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి, రాకేష్ రెడ్డి, వంశీకృష్ణ, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు తదితరులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రత్యేకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారితో మాట్లాడినట్లు చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించి పలు కీలక సూచనలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసినట్లు వీర్లపల్లి శంకర్ తెలిపారు. జిల్లాలోని ఇతర ప్రాజెక్టులకు సంబంధించి వీలైనంత త్వరగా భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. భూసేకరణ నిధుల విషయంలో జాప్యం జరగకుండా వెంటనే చెల్లింపులు జరిగేలా చూస్తామని సీఎం పేర్కొన్నారని ఆయన స్పష్టం చేశారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులపై జిల్లా మంత్రులు మిగతా.. 2లో





అక్షిత ఎఫెక్ట్

- అక్షిత అక్షరం ప్రజాయుధం
- మళ్ళీ నిర్మిస్తే చర్యలు తప్పవ్
- బిల్డర్‌కు అధికారుల హెచ్చరిక
- స్పందించిన రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు

# కదిలిన అధికారులు తవ్విన కాల్వ పూడ్చివేత

**మేడ్చల్, అక్షిత బ్యూరో:** అక్షిత అక్షరం ఆయుధమైంది. బడా సంస్థకు బలాదూర్ వార్తకు అధికారులు కదిలారు. సంస్థ చేపట్టిన పనుల వద్దకు జేసీబీని తీసుకెళ్లి ఆయా కరకట్ట కాల్వ గుంతలను పూడ్చివేశారు. మళ్ళీ నిర్మిస్తే కేసులు నమోదు చేస్తామని బిల్డర్ కు హెచ్చరికలు జారీ చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారుల తీరుతో ప్రజలు హర్షం



అక్షిత
General జనరల్
బడా సంస్థకు బలాదూర్?

వ్యక్తం చేశారు. అక్షిత కథనంతో వచ్చిన కదలికతో అక్షిత అక్షర యజ్ఞంపై ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల చేతుల్లో పాశుపతాస్త్రంగా అక్షిత అక్షరం వర్ధిల్లుతుందన్నారు.

బడా సంస్థకు బలాదూర్..? అనే శీర్షిక కథనంతో అక్షిత జాతీయ దినపత్రికలో చెరువు కట్ట అక్రమ అడ్డుకునే వారేరి! అడ్డగోలుగా పెక్సీలు ఏర్పాటు ప్రమాదకరంగా మారిన కోతినార్ చెరువు కరకట్ట ఆందోళన వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు బిల్డర్ కు పరోక్షంగా మిగతా.. 2లో

# కొనుగోళ్ల లక్ష్యాన్ని అధిగమించాలి

- దిగుమతుల వేగవంతానికి మరిన్ని అన్‌లోడింగ్ పాయింట్లు
- రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాల్లో కలెక్టర్ సుడిగాలి పర్యటన

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:** జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, రానున్న వారం రోజుల్లో నిర్దేశిత కొనుగోలు లక్ష్యాన్ని పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ స్పష్టం చేశారు. మంగళవారం ఆయన ఆత్మకూరు (ఎస్)మండల కేంద్రంలోని రైస్ మిల్లుతో పాటు, పాతర్లపహాడు గ్రామంలోని అరోహి రైస్ మిల్లును సందర్శించి ధాన్యం నిల్వలు, మిల్లింగ్ మిగతా.. 2లో



# భూ సేకరణలో ఆటంకాలొద్దు

- పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ఆపేది లేదు
- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సచివాలయంలోని వారి కార్యాలయంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలని వారు మంత్రిని కోరారు. ప్రాజెక్టు చరిత్రాత్మక ప్రాధాన్యతను వివరించి, దీని ద్వారా జిల్లాలో నీటి సమస్యలు పూర్తిగా పరిష్కారమవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లోనూ మిగతా.. 2లో

# కదిలిన అధికారులు - తవ్విన కాల్వ పూడ్చివేత

మొదటి పేజీ తరువాయి..

సహకరిస్తున్న మూడు శాఖల అధికారులు గాగిల్లాపూర్ కోతినార్ చెరువు కట్ట కింద సి ఎర్రా పేరుతో 11 ఎకరాలలో విల్లాలు నిర్మిస్తున్న కాసా గ్రాండ్ బడా నిర్వహణ సంస్థ. కరకట్ట బాండ్ ను తొవ్వి ఏకంగా, రిటైన్ వాల్ నిర్మిస్తున్న ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు కన్నెత్తి చూడడం లేదంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలతో కరకట్ట పరిస్థితి ప్రమాదకరంగా, మారడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అనే అక్షిత జాతీయ దినపత్రికలో ప్రచురితమైంది. అక్షిత పత్రికలో వచ్చిన వార్త ఈ కథనానికి స్పందించిన ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు. సైట్ దగ్గరికి వెళ్లి పరిశీలించి కరకట్ట బాండ్ ను తవ్విన బడా నిర్మాణ సంస్థకు ఇలాంటి పనులు చేస్తే చర్యలు తప్పవు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇరిగేషన్ ఏఈ నరేందర్, వర్క్ ఇన్స్పెక్టర్ సునీల్ కుమార్ రెవెన్యూ అధికారులు వెంటనే జెసిబి సాయంతో బాండ్ కాంక్రీట్ వాల్ కోసం తవ్విన కాల్వను వెంటనే జెసిబి సాయంతో పూడ్చివేతలు చేపట్టారు. కరకట్టపైన పెక్సీలు ఏర్పాటు



చేశారు. వెంటనే వాటిని తొలగించాలని నిర్మాణ సంస్థకు, ఇరిగేషన్ అధికారులు హెచ్చరించారు. పూడ్చివేతలు చేపట్టిన చోట మళ్లీ నిర్మాణం కోసం పనులు ప్రారంభిస్తే చర్యలు తప్పవు కేసులు నమోదు చేస్తామని ఇరిగేషన్ ఏఈ నరేందర్ హెచ్చరించారు.

# ఆగని అక్రమ మట్టి తవ్వకాలు...

- **సత్తుపల్లి మండలంలో పెట్రేగిపోతున్న మట్టి మాఫియా!**
- **నిబంధనలకు విరుద్ధంగా చెరువుల్లో లోతు తవ్వకాలు**
- **ప్రభుత్వ భూములపై కన్నేసిన మట్టి దందా**
- **నిత్యం వందలాది వాహనాల్లో మట్టి తరలించి సొమ్ము చేసుకుంటున్న వైనం**
- **అధికారుల మౌనంపై ప్రజల్లో తీవ్ర విమర్శ.**

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:**


సత్తుపల్లి మండలంలో అక్రమ మట్టి తవ్వకాల వ్యవహారం రోజురోజుకు మరింత విస్తరిస్తూ ప్రజల్లో తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. అనుమతులు లేకుండా, లేదా అరకొర అనుమతులతోనే చెరువులు, ప్రభుత్వ భూములు, వ్యవసాయ భూముల్లో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రింబవళ్లు జేసీబీలు, టిప్పర్లు, ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తూ కోట్ల రూపాయల అక్రమ వ్యాపారం సాగుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.



### అర్ధరాత్రి అక్రమ తవ్వకాలతో బెంబేలెత్తుతున్న గ్రామాలు

మండలంలోని పలు గ్రామాల చెరువులు, వాగులు, ప్రభుత్వ ఖాళీ భూములు అక్రమ మట్టి మాఫియాకు కేంద్రాలుగా మారిపోయాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా అర్ధరాత్రి సమయాల్లో భారీ యంత్రాలతో తవ్వకాలు జరుపుతూ ట్రాక్టర్లు, టిప్పర్ల ద్వారా మట్టిని తరలిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. రాత్రి వేళల్లో యంత్రాల శబ్దాలు, వాహనాల రాకపోకలతో ప్రజలు నిద్రపోలేని పరిస్థితి నెలకొంది.

చెరువుల్లో నిబంధనలకు విరుద్ధంగా లోతైన గుంతలు తవ్వడం



వల్ల భవిష్యత్తులో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో జరిగిన విషాద ఘటనలు ఇంకా ప్రజల మదిలో ఉండగానే మళ్లీ అదే తరహాలో తవ్వకాలు కొనసాగుతుండటం ప్రజలను భయాందోళనలకు గురి చేస్తోంది.

### సరైన పత్రాలు లేకుండానే వందలాది వాహనాల సంచారం

ప్రతిరోజూ వందలాది టిప్పర్లు, ట్రాక్టర్లు అధిక లోడుతో రోడ్లపై తిరుగుతున్నప్పటికీ రవాణా శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. అనేక వాహనాలకు సరైన పత్రాలు లేకపోవడం, డ్రైవర్లకు లైసెన్సులు లేకపోవడం, అతివేగంగా వాహనాలు నడపడం వంటి అంశాలు ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారాయని ఆరోపిస్తున్నారు.

గ్రామీణ రహదారులు భారీ వాహనాల రాకపోకలతో దెబ్బతింటుండగా, పాదచారులు, విద్యార్థులు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధిక లోడుతో వెళ్తున్న ట్రాక్టర్లు, టిప్పర్లు ప్రమాదాలకు కారణమవుతున్నప్పటికీ సంబంధిత శాఖలు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోంది.

### అధికారుల మౌనంపై ప్రజల్లో బహిరంగ చర్చలు

ఇంత పెద్ద ఎత్తున అక్రమ తవ్వకాలు జరుగుతున్నా రెవెన్యూ, ఇరిగేషన్, మైనింగ్, రవాణా, పోలీసు శాఖల అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదనే ప్రశ్న స్థానికుల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కొందరు మట్టి మాఫియా ప్రభావంతోనే అధికారులు మౌనం పాటిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రజల నుంచి పలుమార్లు ఫిర్యాదులు వెళ్లినా కేవలం పేరుకే తనిఖీలు నిర్వహించి మళ్లీ పరిస్థితిని వదిలేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ మట్టి తవ్వకాలపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది.

### పర్యావరణానికి తీవ్ర ముప్పు

అక్రమ మట్టి తవ్వకాల వల్ల పర్యావరణ సమతుల్యత దెబ్బతింటోందని పర్యావరణ ప్రేమికులు హెచ్చరిస్తున్నారు. చెరువుల లోతు పెరగడం వల్ల భూగర్భ జలాలపై ప్రభావం పడే అవకాశం ఉందని, వర్షాకాలంలో ప్రమాదకర పరిస్థితులు ఏర్పడవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అదేవిధంగా వ్యవసాయ భూముల సారవంతత తగ్గిపోవడంతో రైతులు భవిష్యత్తులో నష్టపోయే ప్రమాదం ఉందని అంటున్నారు.

### ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలి

జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి అక్రమ మట్టి తవ్వకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని స్థానిక ప్రజలు, పర్యావరణ ప్రేమికులు కోరుతున్నారు. అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, సంబంధిత శాఖల అధికారుల నిర్లక్ష్యంపై కూడా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమ మట్టి తవ్వకాలను పూర్తిగా అరికట్టకపోతే భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు, పర్యావరణ నష్టాలు తప్పవని ప్రజలు హెచ్చరిస్తున్నారు. "ప్రజల ప్రాణాలు ముఖ్యమా... లేక మట్టి మాఫియా లాభాలా?" అనే ప్రశ్న ఇప్పుడు సత్తుపల్లి మండలంలో గట్టిగా వినిపిస్తోంది.



# కొనుగోళ్ల లక్ష్యాన్ని అధిగమించాలి

మొదటి పేజీ తరువాయి..

ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. నూతనకల్ మండలంలోని ఎర్రపహాడ్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులతో మాట్లాడారు. మద్దిరాల మండల కేంద్రం,గుమ్మడివల్లి గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలోని కొనుగోలు కేంద్రంతో పాటు, వెంపటి గ్రామం రావులపల్లి క్రాస్ రోడ్ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రాలను తనిఖీ చేశారు.

తిరుమలగిరి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.నాగారం మండలం ఈటూరు గ్రామంలోని సోమేశ్వర రైస్ మిల్లును సందర్శించి అన్ లోడింగ్ సామర్థ్యాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అన్ని శాఖల అధికారుల సమన్వయంతో కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా అన్‌లోడింగ్ చేస్తున్నట్లు తెలిపారు.ధాన్యం దిగుమతి ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా ఉండేందుకు వీలుగా,పెద్ద ఎత్తున అన్‌లోడింగ్ పాయింట్లను గుర్తించినట్లు ఆయన వెల్లడించారు.రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. రానున్న వారం రోజులు అత్యంత కీలకమని కాబట్టి అధికారులు,మిల్లుల యజమానులు సమన్వయంతో పనిచేసి లారీలను వేగంగా అన్‌లోడ్ చేయించాలని ఆదేశించారు. ఈ సమయంలో కలెక్టర్ వెంట ఆత్మకూర్(ఎస్) తహసిల్దార్ హమీసింగ్, నూతనకల్ తహసిల్దార్ శ్రీనివాసరావు,మద్దిరాల తహసీల్దార్ తబిత, వ్యవసాయ శాఖ ఎఓ రుహి,తుంగతుర్తి తాసిల్దార్ దయానంద్,ఎంపీడీవో శేషు కుమార్,ఏడిఏ రమేష్ బాబు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా భూసేకరణ

మొదటి పేజీ తరువాయి..

సంబంధిత జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రాజెక్టుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని ఇతర సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి మంత్రులు ఎమ్మెల్యేలు తీసుకెళ్లారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారని తెలిపారు. జిల్లాలో సమస్యల పరిష్కారం పనుల్లో పురోగతిపై మంత్రుల ఆధ్వర్యంలో తరచూ తనను కలవాలని సీఎం ఆదేశించినట్లు తెలిపారు. ఈ భేటీ సందర్భంగా ఎమ్మెల్యే, రాష్ట్ర భద్రత సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ సంతోషం వ్యక్తం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పాలమూరు రంగారెడ్డి సాగునీటి ప్రాజెక్టు తీరుపై స్పందించి భూసేకరణ వాటికి చెల్లించాల్సిన బిల్లులతో పాటు పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలియజేయడం ఎంతో శుభ పరిణామం అని తెలిపారు. లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ నిర్మాణానికి ఒక్కొక్కటిగా సమస్యలు తీరిపోతున్నాయని వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్వయంగా ధన్యవాదాలు తెలియజేసినట్లు తెలిపారు..

# భూ సేకరణలో ఆటంకాలొద్దు

మొదటి పేజీ తరువాయి..

ఆపే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడంతో పాటు మిగిలిన నిధులను కూడా విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.అలాగే ప్రాజెక్టు పూర్తి కావడానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను వేగంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. భూసేకరణలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుపై ఎప్పటికప్పుడు సమగ్ర సమీక్ష నిర్వహించి, పనుల పురోగతిని పర్యవేక్షిస్తామని తెలిపారు. పాలమూరు ప్రాంత అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకమని, రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వివరించారు. పదిహేను రోజుల్లోగా ఉమ్మడి జిల్లాకు వస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రులు జూపల్లి కృష్ణారావు వాకిటి శ్రీహరి , ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, రాజేష్ రెడ్డి వీర్లపల్లి శంకర్,లిడాక్టర్ వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వేధింపులు తట్టుకోలేక దళితురాలు చెన్నమ్మ ఆత్మహత్య

**నాలుగు రోజులుగా న్యాయం కోసం నిరీక్షణ**

**ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య**

**కొందుర్గు మండలం తంగెళ్లపల్లి గ్రామంలో ఘటన**

**తన చావుకు కారణం వీరే అంటూ ఆరుగురుపై శుభలేఖ పై రాసి ఉరి వేసుకున్న వైనం**

**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి:**

తనకు న్యాయం జరగలేదని మనస్తపానికి గురైన ఓ మహిళ తన మరణానికి వీరే కారణం అంటూ రాసిపెట్టి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండలం తంగెళ్లపల్లి గ్రామానికి చెందిన ఎద్దు చెన్నమ్మ అనే దళిత మహిళ ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామస్తుల కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన ఎద్దు సురేష్ ఎద్దు నరేష్ లక్ష్మమ్మ అనిత స్వరూపలు ఇటీవలే చెన్నమ్మపై దాడికి




పాల్పడ్డారని వివరించారు. ఇంటి మీదికి వచ్చి దౌర్జన్యానికి పాల్పడుతూ.. నాన్న బూతులు తిడుతూ తీవ్రంగా అవమానించారు. దీనిపై చిన్నమ్మ అతని కుమారుడు ఎద్దు సందీప్ తో కలిసి మూడు రోజుల క్రితం కొందుర్గు పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా వారిపై ఫిర్యాదు చేసింది. అయితే పోలీసులు ఈ వ్యవహారంలో సరైన రీతిలో స్పందించలేదని చెన్నమ్మ కుమారుడు సందీప్ ఆవేదన వ్యక్తం చేశారు. తమను రక్షించేవారు ఎవరని బాధపడుతూ తన తల్లి చెన్నమ్మ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిందని ఈ సమయంలో ఇంట్లో ఉన్న ఒక శుభలేఖ కార్డుపై దాడి చేసిన వారి పేర్లు రాసి ఉరివేసుకొని చనిపోయిందని కుమారుడు సందీప్ కన్నీరు మున్నీరుగా విలపించాడు.

చేన్నమ్మకు కాస్త భరోసా కల్పించి న్యాయం జరుగుతుందన్న అండ దొరికి ఉంటే ఆమె భయపడి ఆత్మహత్యకు పాల్పడేది కాదని అంటున్నారు.

తంగేళ్లపల్లి గ్రామంలో ఫ్యాక్షన్ రాజకీయాలను తలపించే విధంగా ఉంటాయని బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. చేన్నమ్మ మృతి పట్ల విష్ణువర్ధన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆమె మృతదేహాన్ని పరిశీలించారు. చేన్నమ్మ కుమారుడు సందీప్ ను సముదాయించారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. తంగేళ్ళపల్లి రాజకీయాలు అత్యంత దౌర్భాగ్యమని అన్నారు. ఫిర్యాదు స్వీకరించిన అనంతరం పోలీసులు ఆమెకు న్యాయం చేసి ఉంటే నిర్లక్ష్యం చేయక పోయి ఉంటే ఆమె ఆత్మహత్యకు పాల్పడేది కాదని విచారం వ్యక్తం చేశారు.

చెన్నమ్మ మృతి పై పోలీసుల నిర్లక్ష్యం నశించాలని దీనిపై ప్రత్యేక విచారణ జరిపించాలని డిసిపిని అవసరమైతే కమిషనర్ ను కలుస్తానని దీనిపై సంబంధిత అధికారిపై చర్య తీసుకోవాలని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కేసులో పూర్తి నిర్లక్ష్యం ఎక్కడ జరిగిందో పూర్తి సాక్షాదారాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. చెన్నమ్మపై దాడి జరిగిన వీడియోలు కూడా ఉన్నాయని దౌర్జన్యం చేసిన వీడియోలు కూడా ఉన్నాయని అయినప్పటికీ పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి గల కారణాలను ఉన్నదధికారులు సమీక్షించాలని చర్యలు చేపట్టాలని విష్ణువర్ధన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సంఘటనలో చట్ట ప్రకారమే వ్యవహరించినట్లు కొందూరు ఎస్సై రవీంద్రనాయక్ వెల్లడించారు. ఉరేసుకునే ఆత్మహత్య చేసుకున్న సంఘటనలో అందిన ఫిర్యాదు మేరకు ఆ ఆరుగురుపై కేసు నమోదు చేసి ఇద్దర్ని అరెస్టు చేసినట్లు ఎస్సై రవీంద్రనాయక్ వివరించారు






# హోటళ్లు, లాడ్జీల యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలి

**బస చేసేవారి గుర్తింపు ఆధారాలు సేకరించడం తప్పనిసరి**

**పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** నగరంలో ఇటీవల పీఎంజే జ్యువెలరీలో జరిగిన భారీ దోపిడీ ఉదంతాన్ని పురస్కరించుకుని కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హోటళ్లు, లాడ్జీల యజమానులు, నిర్వాహకులతో కరీంనగర్ కమీషనరేట్ కేంద్రంలోని అస్త్ర కన్వెన్షన్ హాలునందు పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఆయుధాలతో కూడిన ఓ అంతర్రాష్ట్ర దొంగల ముఠా నకిలీ ఆధార్ కార్డులు, తప్పుడు ఫోన్ నంబర్లు, తప్పుడు చిరునామాలు ఇచ్చి నగరంలోని పలు హోటళ్లలో దాదాపు రెండు నెలల పాటు బస చేసి, నిఘా ,రెక్కి నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలిందన్నారు. ఈ నేపథ్యంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజల భద్రతే ధ్యేయంగా పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా కఠినమైన మార్గదర్శకాలను జారీ చేస్తున్నామని తెలిపారు. ఈ క్రమంలో హోటళ్లు, లాడ్జీలకు ముఖ్య భద్రతా చర్యలపై సూచనలు చేశారు. హోటల్ లేదా లాడ్జీలలో రూములు కేటాయించే ముందు ప్రభుత్వ గుర్తింపు కార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలి. కేవలం ఆధార్ కార్డులను గుడ్డిగా నమ్మకుండా అందులోని ఫోటో వయస్సు, చిరునామా అసలైనవా కాదా అని సరిచూసుకోవాలి. అవసరమైతే అదనపు గుర్తింపు కార్డులను అడగాలన్నారు. కస్టమర్లు ఇచ్చే మొబైల్ నంబర్ పనిచేస్తుందో లేదో క్రాస్–చెక్ చేసుకోవాలి. అది సదరు వ్యక్తి పేరు మీద ఉందో లేదో నిర్ధారించుకోవాలి. విదేశీయులు వస్తే నిబంధనల ప్రకారం తక్షణమే సమాచారం అందించాలన్నారు. ప్రతి హోటల్‌లో హై–రెజల్యూషన్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి. కనీసం 90 రోజుల ఫుటేజీని భద్రపరచాలి. గెస్ట్ రిజిస్టర్, ఐడీ ప్రూఫ్స్, వాహనాల వివరాలు, చెక్–ఇన్/చెక్–అవుట్ సమయాలను డిజిటల్ రూపంలో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు.లగేజీ లేకుండా రూమ్ తీసుకునేవారు, ఆయుధాలు లేదా అనుమానాస్పద బ్యాగులతో వచ్చేవారు, సీసీ కెమెరాల ముందుకు రాకుండా తప్పించుకునే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలి. భారీ నగదు లావాదేవీలు చేసే వారి వివరాలను వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరవేయాలి.నిబంధనలు ఉల్లంఘించి, నిందితులకు ఆశ్రయం కల్పించినా లేదా పోలీసుల తనిఖీలకు సహకరించకపోయినా సదరు హోటల్ యాజమాన్యాలపై క్రిమినల్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.అంతర్రాష్ట్ర నేరగాళ్ల కదలికలను అణచివేయడానికి కరీంనగర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత నిఘా, ఎన్‌ఫోర్స్‌మెంట్ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏసీపీ స్థాయి అధికారితో పోలీసు ప్రత్యేక టీము లాడ్జి మరియు హోటల్స్ భద్రత ప్రమాణాలపై తనిఖీలు చేసి పలు సూచనలు చేయనున్నట్లు తెలిపారు. సరిహద్దులు, వ్యూహాత్మక ప్రాంతాల్లో నాకా బందీ,నగరంలోని ప్రధాన కూడళ్లు, అంతర్రాష్ట్ర సరిహద్దుల వద్ద పగలు, రాత్రి తేడా లేకుండా 'నాకా బందీ' వాహనాల తనిఖీ, నిర్వహిస్తున్నారు. నకిలీ నంబర్ ప్లేట్లు, అద్దె వాహనాలు, తప్పుడు పత్రాలతో తిరిగే వారిని నిశితంగా పరిశీలిస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాలు, శివారు కాలనీలలో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు. కొత్తగా అద్దెకు దిగిన వారు, అనుమానాస్పద వ్యక్తులు మరియు పాత నేరస్థుల ఇళ్లలో తనిఖీలు చేస్తున్నామన్నారు. బహిరంగ ప్రదేశాల్లో తనిఖీలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, మార్కెట్ ప్రాంతాలు, జ్యువెలరీ షాపులు, ఫైనాన్స్ సంస్థల వద్ద బ్లూ కోల్ట్స్, టాస్క్‌ఫోర్స్ మరియు ప్రత్యేక పోలీస్ బలగాలతో నిరంతర పెట్రోలింగ్ పెంచడం జరిగిందన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నా, హఠాత్తుగా ఇళ్లు అద్దెకు తీసుకుని వింతగా ప్రవర్తిస్తున్నా, అనాథగా వాహనాలు వదిలేసి వెళ్లినా వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఏసీపీ వెంకటస్వామి, ఇన్స్పెక్టర్లు రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, తిరుమల్, స్థానిక హోటల్స్,లాడ్జి నిర్వాహకులు, యజమానులు పాల్గొన్నారు.

# పుష్కరాలకు భారీగా వచ్చే భక్తులకు వైద్య ఆరోగ్యశాఖ తరపున ఏర్పాట్లు పూర్తి

**రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్**

**భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి**

కాళేశ్వరంలో ఈ నెల 21 నుండి జూన్ 1వ తేదీ వరకు నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల సందర్భంగా భక్తులకు అందించనున్న వైద్య సేవల ఏర్పాట్లను పర్యవేక్షించడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్ మంగళవారం కాళేశ్వరం ప్రాంతాన్ని సందర్శించారు..




ఈ సందర్భంగా కాళేశ్వరం పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 10 వైద్య శిబిరాలు, 20 పడకల సామర్థ్యంతో ఏర్పాటు చేసిన రెండు ఆసుపత్రులను ఆయన పరిశీలించారు..



ఈ సందర్భంగా డాక్టర్ రవీందర్ నాయక్ మాట్లాడుతూ, సరస్వతి అంత్య పుష్కరాలకు భారీగా వచ్చే భక్తులకు వైద్య ఆరోగ్యశాఖ తరఫున ఎలాంటి లోటు లేకుండా సమగ్ర వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వైద్య శిబిరాలలో అవసరమైన మందులు, సిబ్బంది, అత్యవసర సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

భక్తుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన తెలిపారు..ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ములుగు జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాలరావు, హనుమకొండ జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, ప్రోగ్రాం అధికారులు , వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వాసుపత్రుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందాలి

### సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

**యాదాద్రి భువనగిరి/ అక్షిత బ్యూరో:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండి మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.మంగళవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగెడపల్లి లో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రిలో అందు తున్న వైద్య సేవలు, గర్భిణీ స్త్రీలకు అందజేస్తున్న ఆరోగ్య పరీక్షలు, నిర్మాణంలో ఉన్న నూతన భవనం పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రోజు ఓపీకి ఎంతమంది రోగులు వస్తున్నారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సరైన చికిత్స అందేలా చూడాలని సూచించారు. ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ఎన్‌సీడీ క్యాంపును కలెక్టర్ పరిశీలించారు. క్యాంపుకు వచ్చిన గర్భిణీ స్త్రీలకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలను పరిశీలించి, వారికి అందిస్తున్న సేవలపై వివరాలు తెలుసుకున్నారు. గర్భిణీల రక్తపోటు, షుగర్ తదితర పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, అవసరమైన మందులు సమయానికి అందించాలని వైద్య అధికారులకు ఆదేశించారు.అనంతరం గర్భిణీ స్త్రీల ఆరోగ్య రికార్డులను పరిశీలించి, వారు ప్రతి నెలా రెగ్యులర్‌గా చెకప్‌కు వస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయా, అవసరమైన మందులు సరిపడా నిల్వలో ఉన్నాయా అనే విషయాలపై ఆరా తీశారు. గర్భిణీల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, హైరిస్క్ కేసులను ముందుగానే గుర్తించి తగిన వైద్యం అందించాలని సూచించారు. పి హెచ్ సి పరిధిలో ప్రతి నెల ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయనీ అధికారులను అడిగి తెలుసుకున్నారు.




సాధారణ ప్రసవాలను ప్రోత్సహిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు మరింత నమ్మకం కలిగే విధంగా సేవలు అందించాలని పేర్కొన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న నూతన పిహెచ్‌సి భవనాన్ని పరిశీలిం చారు. భవన నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న చిన్న చిన్న పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అనంతరం ఐకెపి ధాన్యం కొనుగోలు సెంటర్ ను కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. ఎంత మేరకు ధాన్యం నిల్వ ఉందని, ఎంత మేర కొనుగోలు చేశారని ఆరా తీశారు. ధాన్యం కొలుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి జిల్లా వైద్యాధికారి మనోహర్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి అంత్య పుష్కరాలకు విద్యుత్ ఏర్పాట్లు పూర్తి..

### లక్షలాది భక్తులకు నిరంతరాయ విద్యుత్ సరఫరా లక్ష్యం

### టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి, ఐఏఎస్

**అక్షిత ప్రతినిధి భూపాలపల్లి:**

ఈ నెల 21వ తేదీ నుండి జూన్ 1వ తేదీ వరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాలేశ్వరంలో నిర్వహించనున్న సరస్వతి అంత్య పుష్కరాల కు అన్ని విద్యుత్ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు టీజీఎన్‌పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి తెలిపారు.పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు..ఈ సందర్భంగా మొత్తం 330 ఎనిమిది మీటర్ల స్తంభాలు, 152 తొమ్మిది మీటర్ల స్తంభాలు, 8 పదకొండు మీటర్ల స్తంభాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా సుమారు 5 కి.మీ. 11 కేవీ లైన్, 12 కి.మీ. ఎల్‌టీ లైన్ వేయడం పూర్తయినట్లు వెల్లడించారు. మొత్తం 18 ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.


నిరంతరాయ విద్యుత్ సరఫరా నిర్వహణ కోసం 16 కీలక ప్రాంతాలలో 12 రోజుల పాటు రౌండ్ ది క్లాక్ పర్యవేక్షణ చేపడుతున్నట్లు తెలిపారు.విధుల్లో నలుగురు డివిజనల్ ఇంజినీర్లు, 6 మంది అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు, 13 మంది అసిస్టెంట్ ఇంజినీర్లు, 12 మంది సబ్ ఇంజినీర్లు, 13 మంది లైన్ ఇన్స్పెక్టర్లు, 9 మంది లైన్మెన్లు, 45 మంది అసిస్టెంట్ లైన్మెన్లు తదితర సిబ్బంది కలిపి మొత్తం 150 మంది విధులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు విఫలమైన సందర్భంలో వెంటనే మార్పిడి చేయడానికి అదనపు స్పేర్ ట్రాన్స్‌ఫార్మర్లను కూడా సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

దేవాలయం, టెంట్ సిటీ, వీఐపీ ఘాట్, మెయిన్ ఘాట్, హరిత హోటల్ తదితర కీలక ప్రాంతాలకు డబుల్ ఫీడింగ్ వ్యవస్థను ఏర్పాటు



చేసినట్లు వెల్లడించారు. ఒక ఫీడర్‌లో అంతరాయం ఏర్పడినప్పటికీ మరో ఫీడర్ ద్వారా వెంటనే విద్యుత్ సరఫరా అందించే విధంగా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.అలాగే బ్రేక్‌డౌన్ పరిస్థితుల్లో తక్షణ స్పందన కోసం కాళేశ్వరం, మహాదేవపూర్, 132 కేవీ కాటారం సబ్‌స్టేషన్ వద్ద ప్రత్యేక బ్రేక్‌డౌన్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

“పుష్కరాలకు వచ్చే లక్షలాది మంది భక్తులకు విద్యుత్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడం మా ప్రధాన లక్ష్యం” అని సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు.



# పెరిక కులం అధ్యక్షుడిగా ఉగ్గే రాజేష్

**రామన్నపేట అక్షిత ప్రతినిధి:**

రామన్నపేట పట్టణ పెరిక కుల సంఘం ఎన్నికలు నిర్వహించగా కుల బంధువులందరూ కలసి ఏకగ్రీవంగా ఉగ్గే రాజేష్ ను ఎన్నుకోవడం జరిగింది వారితోపాటు ప్రధాన కార్యదర్శిగా బుర్రి రవీందర్ గౌరవాధ్యక్షులుగా గరిక సత్యనారాయణ కోశాధికారిగా కానుగంటి మునిశ్వర్ మరియు కార్యవర్గ సభ్యులందరినీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు తిప్పని పరమేష్ ,కోట సుధాకర్ వారి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించడం జరిగింది ఎన్నికల అనంతరం ఆ కార్యవర్గ మొత్తాన్ని ప్రమాణ స్వీకారం చేయించి ఎన్నికైనట్లుగా ధ్రువీకరణ పత్రాలు అందించడం జరిగింది ఆ తర్వాత నూతన అధ్యక్షుడు ఉగ్గే రాజేష్ మాట్లాడుతూ కులానికి అన్ని విధాల నా వంతు సహాయ సహకారాలని అందిస్తానని ఎవరికైనా మంచి చెడు కార్యక్రమాలు ఏవైనా నేను నా కార్యవర్గం ముందుండి నడిపిస్తామని కుల ఐక్యతకు తోడ్పడుతామని త్వరలోనే కుల భవన నిర్మాణాన్ని నిర్మించడానికి నా వంతు కృషి చేస్తానని ఎవరికైనా ఎలాంటి బాధలు వచ్చినా మేము ముందుండి పరిష్కరించడానికి మా వంతు సహాయం చేస్తామని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారు కొమిరిశెట్టి నరసింహులు కోశాధికారి దాచేపల్లి రాజు రాజాపేట ప్రధాన కార్యదర్శి అంకతి బిక్షపతి ఎన్నారం అధ్యక్షులు మద్ది రమేష్ అరిగ నాగరాజు బొట్టు నరహరి గోదాసు అంజయ్య కోట విజయ వెంకన్న గట్క నవీన్ బుర్రి ఉపేందర్ బుర్రి సతీష్ ఉగ్గే మణికంఠ మరియు కుల పెద్దలు కుల బంధువులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా మజ్జిగ పంపిణీ

### కామ్రేడ్ తన్నీరుకృష్ణార్జునరావు (వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ అధ్యక్షులు)

### తన్నీరు కృష్ణవేణి (ఐద్వా సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి)

**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** కల్లూరు బస్టాండులో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి వేసవిలో సాంత్వన కల్పించాలి అనే సంకల్పంతో మంగళవారం రోజు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా తన్నీరు కృష్ణార్జునరావు-కృష్ణవేణిల ఆధ్వర్యంలో ప్రయాణి







కులకు, ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసినారు.ఈ సందర్భంగా టీం సత్తుపల్లి తరపున, ప్రయాణికుల తరఫున కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య కి నివాళులు అర్పిస్తూ... వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు.మజ్జిగ పంపిణీ చేసిన దాతలకు ప్రత్యేకమైన అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
బుధవారం । 20 । మార్చి । 2026

# కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య

**వనపర్తి,అక్షిత ప్రతినిధి:** కొత్తకోట సిఐటియు కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత పేద ప్రజల కార్మికుల వర్గాల ఆశజ్యోతి 41వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి సీఐటీయూ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ



సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ పేదలందరికీ తినడానికి తిండి కట్టుకోవడానికి బట్ట ఉండడానికి ఇల్లు ఇలాంటి మౌలిక సదుపాయాలు కల్పన కోసం పార్లమెంటులో ప్రజల పక్షాన నిలబడి న నిత్యజీవి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కావలి చిన్న వెంకటయ్య, భవన నిర్మాణ తాపీ కార్మిక సంఘం టౌన్ మాజీ అధ్యక్షులు ఎం వెంకటయ్య, నందిమల్ల నాగన్న, హమాలి సంఘం అధ్యక్షులు నెల్లూరు కురుమన్న, రాజు, శంకర్, సీఎం ప్రియప్రదర్శనం తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిని ఎట్టి పరిస్థితుల్లో ప్రైవేటీకరణ కానియ్యం

**-తెలంగాణా బొగ్గు గని కార్మిక సమాఖ్య వ్యవస్థాపక కన్వీనర్ కెంగర్ల మల్లయ్య..**

**భూపాలపల్లి, అక్షిత ప్రతినిధి:** కార్మికులకు జీతాలు ఇవ్వడానికి సింగరేణి సంస్థ బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొందని తెలంగాణా బొగ్గు గని కార్మిక సమాఖ్య వ్యవస్థాపక కన్వీనర్ కెంగర్ల మల్లయ్య అన్నారు..సింగరేణి కార్మికుల మనుగడ ప్రశ్నార్థకంగా మారిన వేళ కార్మిక సమస్యలపై గల మెత్తడానికి నిఖార్సైన కార్మిక శక్తిగా తెలంగాణా బొగ్గు గని కార్మిక సమాఖ్య ఏర్పాటైందన్నారు...

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంగళవారం బొగ్గు గని కార్మిక సమాఖ్య వ్యవస్థాపక కన్వీనర్ కెంగర్ల మల్లయ్య మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా TGBKS ఆవిర్భవించిందన్నారు.



ప్రభుత్వం నుండి దాదాపు సంస్థ కు 51 వేల కోట్లు రావాల్సి ఉందని, ప్రభుత్వం సంస్థ కు ఇవ్వాల్సిన డబ్బులు ఇవ్వకపోవడంతో, సింగరేణి నేడు అప్పుల్లో కూరుకుపోయిందన్నారు..సింగరేణికి రావాల్సిన వేల కోట్ల పై ప్రభుత్వం తో పోరాటానికి కార్యాచరణ సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు..సింగరేణిలో ఉన్న మిగతా సంఘాలు కార్మికుల హక్కుల కోసం పోరాడటం మర్చిపోయాయని ఆయన ఎద్దేవా చేశారు.. ఒకప్పుడు పోరాడి సాధించుకున్న వారసత్వ ఉద్యోగాలు ఇప్పుడు కనుమరుగు అయ్యే పరిస్థితికి వచ్చిందన్నారు..సింగరేణిని ప్రైవేటీకరణ దిశగా తీసుకుపోతున్నారని, తెలంగాణకు మకుటంలా ఉన్న సింగరేణి నీ ఎట్టి పరిస్థితులలోను ప్రైవేటి కరణ కానీయమని,

సింగరేణి సంస్థ ను కాపాడుకోవడమే మా కర్తవ్యం అని కెంగర్ల మల్లయ్య పేర్కొన్నారు..బొగ్గును ఉత్పత్తి చేసి , ఆ బొగ్గును అమ్ముకోలేని స్థితిలో సంస్థ ఉండటం దారుణమన్నారు...కార్మికుల హక్కుల కోసం TGBKS నిరంతరం పని చేస్తుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మంద సంపత్, ముస్కే లక్ష్మణ్ , అనిల్, రాకేశ్ రెడ్డి, కిషన్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# నక్షబాటలను, పాటు కాలువలను ఆక్రమిస్తే సహించం

**టిడిపి పోలీస్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు**

**షాద్ నగర్ అక్షిత ప్రతినిధి:** ప్రకృతి సిద్ధమైన వనరులకు ఆటంకం కలిగిస్తే మానవ మనుగడ ప్రశ్నార్థకమవుతుందని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు అన్నారు. మంగళవారం నందిగామ మండలం మొదల్లగూడెంలోని సర్వేనెంబర్ 292 భూముల్లో ఆక్రమణకు గురైన నీటి పరివాహ ప్రదేశాలను పరిశీలించారు. సర్కారు భూములను చౌకగా తీసుకొని న క్షబాటులను, కాలువలను, కుంటలను ధ్వంసం చేస్తే రాబోయే రోజుల్లో భారీ వరద విపత్తుకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. గతంలో టిడిపి హయాంలో పాటు కాలువలు, చెక్ డ్యాములు నిర్మించిందని, జన్మభూమి, ప్రజల వద్దకు పాలన వంటి పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు లబ్ధి చేకూర్చిందన్నారు. ప్రకృతి సిద్ధంగా వచ్చే నీటి పరివాహక ప్రదేశంలో కళాశాలను నిర్మించి వరద నీటిని పక్కదారి మళ్లించిన వారిపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. కళాశాల నిర్మాణం పేరుతో ప్రభుత్వ భూముల్లోని మట్టిని తీసి వ్యాపారం చేయడం సిగ్గుచేటు అన్నారు. మొదల్లగూడలో వంతెన వద్ద



వరద నీరు రాకుండా వేసిన సిమెంటు పలకలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఇఇ చంద్ర ప్రకాష్ కు సూచించారు. సింబాసిస్ ఇచ్చిన 40 ఎకరాల ప్రభుత్వ భూమిని పేదలకు పంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే వెంట మామిడిపల్లి శ్రీకాంత్ రెడ్డి, గడ్డం జంగయ్య, చీకుర్తి సుదర్శన్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.




# ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:** జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో, జిల్లాలో కొనసాగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియపై, జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మండలాల వారి జిల్లాలో ఇప్పటి వరకు పూర్తిచేసిన ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియను నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని అన్నారు. అందుబాటులో లేని రైతులకు సంబంధించి వివరాలను వివిధ మార్గాల్లో అన్వేషించాలని సూచించారు. రిజిస్ట్రీ ప్రక్రియలో ఏవైనా సాంకేతిక సంబంధమైన ఇబ్బందులు ఉంటే పై అధికారుల దృష్టికి తీసుకురావాలని చెప్పారు.

ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ మొత్తం ఎటువంటి తప్పులు లేకుండా పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఇతర అధికారులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గీతం విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి 'ఫ్యూచర్ ఎక్స్5'

**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి:**

పరిశ్రమకు సంబంధించిన జ్ఞానాన్ని, భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే నైపుణ్యాలను విద్యార్థులకు అందించడానికి 'ఫ్యూచర్ ఎక్స్5' పేరిట ఒక చైతన్యవంతమైన నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల శ్రేణికి గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శ్రీకారం చుట్టింది. గీతంలోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తి మార్గదర్శకత్వ డైరెక్టరేట్ (టీఎంసీజీ)లోని శిక్షణ, సామర్థ్య వికాస (టీసీడీ) విభాగం దీనిని ఏర్పాటు చేస్తున్నటు డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు. కృత్రిమ మేధస్సు, సైబర్ సెక్యూరిటీ, ప్రాజెక్టు మేనేజ్ మెంట్, క్వాంటం కంప్యూటింగ్, కార్పొరేట్ రెడీనెస్, ఎథికల్ హ్యాకింగ్ వంటి అభివృద్ధి చెందుతున్న రంగాల నుంచి అనుభవజ్ఞులైన నిపుణులను తీసుకురావడం ద్వారా విద్య, పరిశ్రమ అంచనాల మధ్య అంతరాన్ని తగ్గించడమే ఈ కార్యక్రమ లక్ష్యంగా డాక్టర్ రోజీనా వివరించారు. మే 23 నుంచి జూన్ 6 వరకు నిర్వహించనున్న ఈ సెషన్లు, ప్రతివారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలపై ఆచరణాత్మక అవగాహన పొందడం, ప్రముఖ సంస్థల నిపుణులతో సంభాషించడం, ప్రస్తుత మార్కెట్ పోకడలను అర్థం చేసుకోవడం, వారి వృత్తిపరమైన, కెరీర్ సంసిద్ధతను మెరుగుపరచుకోవడం వంటివి చేస్తారని డాక్టర్ రోజీనా తెలిపారు. మే 23న వినియోగదారు సంబంధాల నిర్వహణ



(సీఆర్ఎం), ప్రాజెక్టు నిర్వహణలను విల్ కామ్ డెలివరీ మేనేజర్ శశిధర్ కొండూరి పరిచయం చేస్తారన్నారు. మే 30న క్వాంటం కంప్యూటింగ్, భద్రతను ఈవై డైరెక్టర్ మూర్తి పరవశివం వివరిస్తారని తెలిపారు. మే 31న కార్పొరేట్ సంస్కృతిని అర్థం చేసుకోవడం, ఇంటర్వ్యూ నైపుణ్యాలు, ఉత్పాదకత, స్వీయ బ్రాండింగ్ లపై ఎంఎక్స్4 భాగస్వామి, మేనేజింగ్ డైరెక్టర్ నవీన్ గురుసిద్ధయ్య శిక్షణ ఇస్తారన్నారు. జూన్ 6న నైతిక హ్యాకింగ్ ను లిబరల్ సెక్యూరిటీ వ్యవస్థాపకులు సుజయ్ గంకిడి పరిచయం చేస్తారని డైరెక్టర్ వివరించారు. పరిశ్రమ భవిష్యత్తు పోకడలను అన్వేషించడానికి, వృత్తిపరమైన సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి, అభివృద్ధి చెందుతున్న కెరీర్ రంగాలకు తమను తాము సిద్ధం చేసుకోవడానికి ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ఆయా సెషన్లలో చురుకుగా పాల్గొనాలని డాక్టర్ రోజీనా మాథ్యూ సూచించారు.




# రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు

**గణపురం మండలంలో**
**రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే**
**రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి..**

**భూపాలపల్లి,అక్షిత ప్రతినిధి:** ధాన్యం కొనుగోలులో అక్రమాలకు పాల్పడి రైతులను మోసం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే రైస్ మిల్లులను సీజ్ చేయడంతో పాటు పోలీస్ కేసులు నమోదు చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హెచ్చరించారు.

మంగళవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌లతో కలిసి గణపురంలోని జానకిరామ్ రైస్ మిల్, చిట్యాల మండలం కైలాపూర్‌లోని లక్ష్మీనరసింహ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లులను ఎమ్మెల్యే జీఎస్సార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం దిగుమతి జరుగుతున్నప్పటికీ రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంటా పూర్తయ్యిన వెంటనే రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వాలని, ఆలస్యం ఎందుకు జరుగుతోందని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ట్రక్ షీట్‌లు ఇవ్వకుండా ధాన్యాన్ని మిల్లులకు తరలించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలులో రైతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ముంచరాదని, ఇటువంటి చర్యల వల్ల జిల్లాకు చెడ్డ పేరు వస్తుందని స్పష్టం చేశారు. అక్రమాలకు పాల్పడితే ఎవరినీ వదిలిపెట్టమని, మిల్లులను సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే విధంగా పనిచేస్తే పూర్తి సహకారం ఉంటుందని, కానీ అక్రమాలను సహించబోమని తెలిపారు.

గత ఎనిమిదేళ్లుగా జరుగుతున్న దోపిడీ పద్ధతులు ఇకపై కొనసాగకుండా తక్షణమే సరిచేసుకోవాలని సూచించారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వడం తప్పనిసరి చేయాలని, దీనిపై జిల్లా యంత్రాంగం పర్యవేక్షణ పెంచాలని ఆదేశించారు..



అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ క్షేత్రస్థాయి తనిఖీల్లో కాంటా పూర్తికాగానే రైతులకు ట్రక్ షీట్‌లు ఇవ్వాలని ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినప్పటికీ, అమలు కావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మళ్ళీ ఇలాంటి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

రైస్ మిల్లుల్లో ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా జరిగేలా చర్యలుతీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, డీఎం రాములు, సహకార అధికారి వాలియా నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ కోర్సులో ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**-జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:** మైనారిటీ మహిళలకు అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ కోర్సులో ఉచిత శిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మైనారిటీ మహిళలకు అసిస్టెంట్ బ్యూటీ థెరపిస్ట్ కోర్సులో ఉచిత శిక్షణ అందించనున్నట్లు ఖమ్మం జిల్లాకు చెందిన ముస్లిం సిక్కు జైన బౌద్ధ పార్సీ మైనారిటీ మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మూడు నెలల వ్యవధి గల ఈ కోర్సుకు ఇంటర్, అంతకంటే పై చదువులు పూర్తి చేసిన 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు అర్హులని పేర్కొన్నారు. దరఖాస్తుదారులు ఇన్‌కమ్ సర్టిఫికేట్ ఆధార్ కార్డు విద్యార్హత సర్టిఫికెట్లు (10వ తరగతి, ఇంటర్) రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాలని తెలిపారు. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు బల్లెపల్లి లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పైన ఉన్న విన్సోల్ ఎడ్యుకేషనల్ సొసైటీలో గాని జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని రెండవ అంతస్తు గది నం. S-29లో గల జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో ఈ నెల 26వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తులు సమర్పించాలని కోరారు. ఇతర వివరాలకు 9704003002 నంబర్‌లో సంప్రదించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ముహమ్మద్ ముజాహిద్ ఆ ప్రకటనలో తెలిపారు.

# తెలంగాణ ఉద్యమకారులకు అన్యాయం జరగకుండా గుర్తించాలి

**-తెలంగాణ ఉద్యమ కారుల ఆకాంక్షల వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భట్టు రాజేందర్ నాయక్**

**ఖమ్మం/అక్షిత బ్యూరో:**

తెలంగాణ ఉద్యమ కారుల ఆకాంక్షల వేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు భట్టు రాజేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం



అందించారు. ఇందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేక మంది తెలంగాణ ఉద్యమ కారులు 2001 నుండి 2014 వరకు రాష్ట్ర సాధన కోసం అవిశ్రాంత పోరాటం శాంతి యుతంగా చేసి రాష్ట్ర సాధనలో అగ్రభాగాన మా జిల్లా ఉద్యమ కారులు నిలబడ్డారు. అటువంటి వారిలో అనేకమంది మరుగునపడే ప్రమాదం ఉన్నందున అడ్వైజరీ కమిటీ వేసి నికార్సైన ఉద్యమ కారులు నష్టపోయే ప్రమాదం కూడా ఉంది. తమరు మా విన్నపాన్ని సానుభూతితో పరిశీలించి ఉద్యమంలో పాల్గొన్న అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేకూరే విధంగా నిర్ణయం గైకొని ఉద్యమ కారులను ఆదుకోవాలని వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మోరు గోపి ఎల్లమ్మ గౌడ్ పగడాల శ్రీను పసుపులేటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మే 20న మందుల దుకాణాలు బంద్

**కెమిస్టుల భవిష్యత్తు రక్షణ కోసం దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్..**

**జగిత్యాల అక్షితబ్యూరో:**

జగిత్యాల జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గాలిపెల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర్శి శంకర్ లు ప్రకటనలో వారు మాట్లాడుతూ, భౌతిక ధ్రువీకరణ లేకుండా మందుల విక్రయం జరగడం వల్ల రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా 12.4 లక్షలకు పైగా మందుల వ్యాపారులు, డిస్ట్రిబ్యూటర్లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్‌కు అనుబంధ సంస్థ అయిన తెలంగాణ కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా బుధవారం ఒక రోజు దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఈ సమస్య కేవలం వ్యాపార వర్గాలకు సంబంధించినది మాత్రమే కాకుండా ప్రజల ఆరోగ్య భద్రతకు సంబంధించిన అత్యంత కీలక అంశమని వారు స్పష్టం చేశారు. ఈ-ఫార్మసీ ప్లాట్‌ఫార్మ్‌లకు ఇచ్చిన నియంత్రణ సడలింపులను కొందరు దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. భౌతికంగా రోగిని లేదా ప్రిస్క్రిప్షన్‌ను ధృవీకరించ కుండా మందులు విక్రయించడం వల్ల ఒకే ప్రిస్క్రిప్షన్‌ను పలుమార్లు ఉపయోగించే అవకాశం పెరుగుతోందని పేర్కొన్నారు.

అలాగే, ఏఐ ఆధారిత నకిలీ ప్రిస్క్రిప్షన్ల ద్వారా యాంటీబయాటిక్స్, అలవాటు చేసే మందులు నియంత్రణ లేకుండా అందుబాటులోకి వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీని వల్ల యాంటిమైక్రోబియల్ రెసిస్టెన్స్ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉందన్నారు.




కార్పొరేట్ సంస్థలు భారీ డిస్కౌంట్లతో మార్కెట్ సమతుల్యతను దెబ్బతీస్తున్నాయని, గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో చిన్న మెడికల్ షాపుల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కోవిడ్ సమయంలో జారీ చేసిన జీవో జీఎస్ఆర్ 220(ఈ)ను ఉపసంహరించడంతో పాటు ఈ-ఫార్మసీలకు సంబంధించిన జీవో జీఎస్ఆర్ 817(ఈ)ను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# టిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరిన యువత

## -కవిత సమక్షంలో కండువా కప్పుకున్న 50 మంది

**సంగారెడ్డి, అక్షిత బ్యూరో:** పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులై, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకురాలు, టిఆర్ఎస్ నాయకురాలు కల్వకుంట్ల కవిత ఆశయాల సాధనలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో యువత పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీలో చేరారు. సంగారెడ్డి నియోజకవర్గానికి చెందిన దాదాపు 50 మంది యువకులు గురువారం హైదరాబాద్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో అధికారికంగా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సంగారెడ్డి టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కులబ్కార్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం జరిగింది. దయాకర్ రెడ్డి నేతృత్వంలో తరలివచ్చిన యువతకు కల్వకుంట్ల కవిత కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

### కవిత ఆశయాలకు అండగా ఉంటాం: యువత

ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువత మాట్లాడుతూ, , తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం కవిత చేస్తున్న కృషి తమను ఎంతగానో ప్రభావితం చేశాయని పేర్కొన్నారు. ఆమె ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ, పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు అంకితమవుతామని యువత స్పష్టం చేసింది.

### యువతకు సముచిత స్థానం: దయాకర్ రెడ్డి

సంగారెడ్డి నాయకుడు కులబ్కార్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రగతి కేవలం టిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని యువత నమ్ముతోంది. కవిత నాయకత్వంపై నమ్మకంతో సంగారెడ్డి నుంచి ఇంతమంది యువతీయువకులు తరలివచ్చి పార్టీలో చేరడం శు




భపరిణామం. రాబోయే రోజుల్లో యువతకు పార్టీలో సముచిత స్థానం, గుర్తింపు ఉంటాయి. ఈ కార్యక్రమంలో సంగారెడ్డికి చెందిన పలువురు ముఖ్య నాయకులు సంగారెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ బాలయ్య కేడిఆర్ యువసేన నాయకులు గోపాల్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు పాల్గొని, పార్టీలో చేరిన యువతకు శుభాకాంక్షలు తెలిపారు. యువత చేరికతో సంగారెడ్డి నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం కానుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.



# రోడేక్కిన రైతులు

## వరి ధాన్యం బస్తాలకి రోడ్డుపై నిప్పు

## 45 రోజులైన కొనుగోలు చేయడం లేదని రోడ్డుపై బైఠాయించిన రాజపేట రైతులు

## కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ రోడ్‌పై బైఠాయించి రాస్తారోకో

**వనపర్తి అక్షిత ప్రతినిధి:** రైతు ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు ఆగ్రహంతో తమ వరి ధాన్య బస్తాలకి రోడ్డుపై నిప్పు పెట్టారు. 45 రోజులైన ధాన్యం కొనుగోలు చేయడం లేదని మండిపడ్డారు. రోడ్డుపై రాజాపేట రైతులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. వనపర్తి మండలం రాజపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు చేయడం లేదని రైతులు వనపర్తి నుండి కొత్తకోటకు వెళ్లే రోడ్డుపై వరి ధాన్యం పోసి ధాన్యానికి నిప్పు పెట్టి ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రఘువర్ధన్ రెడ్డి,రాజాపేట సర్పంచ్ ఎల్లయ్య, ఉప సర్పంచ్ చిన్నా రెడ్డిలు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో ఎక్కడ చూసినా వరి ధాన్యం కుప్పలు కనిపిస్తున్నాయని, రైతుల ధాన్యం అమ్ముకోవడానికి మార్కెట్ యాడ్ తో పాటు కొనుగోలు సెంటర్ల దగ్గర పడిగాపులు కాస్తూ ఎన్నో కష్టాలు పడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వరి ధాన్యం విషయంలో తన మొండి వైఖరిని విడలని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 45 రోజులు అవుతున్నా ఒక్క బస్తా తూకం చేయడం లేదని రైతులు కన్నెర్ర చేశారు. రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం విఫలం చెందిందని తెలిపారు. రైతు భరోసా, రైతు బోనస్ విషయంలో కూడా ప్రభుత్వం నిర్లక్ష్యం చూపి రైతులను మోసం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అంటేనే రైతుల పక్షపాతి అని చెప్పడమే తప్ప ఆచరణలో మాత్రం కాంగ్రెస్ పార్టీ రైతుల పాలిట యమపాషంగా మారిందని విమర్శించారు. అరుగాలం రైతులు కష్టపడి పండించిన దాన్యాన్ని కొనుగోలు చేయలేని ముఖ్య మంత్రి వెంటనే రాజీనామా చెయాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే దాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని లేనిపక్షంలో ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం రాజపేట రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయరాములు, నాయకులు సుదర్శన్ రెడ్డి, మాధవ రెడ్డి, రైతులు తిరుపతయ్య, తెలుగు నారాయణ, మెహాన్ రెడ్డి, సత్యా రెడ్డి, శంకర్ రెడ్డి, మహిళా రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువును చెరబట్టిన వారిపై ఫిర్యాదులు చేసిన చర్యలేవి?

## వందల కోట్ల విలువైన భూమి వెనక అదృశ్యశక్తి ఎవరు?

## పానుగంటి పర్వతాలు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు..

**శేరిలింగంపలి, అక్షిత ప్రతినిధి**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాకి భూ కబ్జాలపై పిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటాము అని తెలిపిన హైడ్రా, రెవెన్యూ అధికారులు ఖానామెట్ ఈదుల కుంట చెరువు విషయంలో పిర్యాదులు బుట్ట దాఖలు చేయడం గమనార్హం కోట్ల రూపాయలు విలువ చేసే భూమి అన్యాక్రాంతం అవుతున్నదని

మంగళవారం రోజు రంగారెడ్డి జిల్లా జయింట్ కలెక్టర్ కిరణ్మయి ఐఏఎస్ ని కలిసి. శేర్లింగంపల్లి లోని ఖానామెట్ సర్వే నెంబర్ 7లో గల ఈదులకుంట చెరువు లో సెల్లార్ లు తవ్వుతున్న భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కాపాడాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ పర్వతాలు విలేకరులతో మాట్లాడుతూ..

కూకట్పల్లి సర్వే నెంబర్ పేరుతో ఖానామేట్ ఈదులకుంట చెరువులు కబ్జా చేసినా కన్స్ట్రక్షన్



యజమానిపై చర్యలు తీసుకోవాలని.

శేర్లింగంపల్లి మండలశీ ఖానామెట్ ఈదులకుంట చెరువు కనుమరుగవుతుంది. ఇంకో నాలుగు రోజులు గడిచితే చెరువు స్థలములో బహుళ అంతస్తులు నిర్మాణం చేస్తారు. ఇప్పటికే చెరువును ఎన్ వి ఎస్ అనే.రియల్ ఎస్టేట్ సంస్థ ఆధీనంలోకి తీసుకొని ఈదులకుంట చెరువును చేరవేగంగా సెల్లార్ తోడిస్తు న్నారు. అందులో నిర్మాణాలు చేసేందుకు సన్నదమవు తున్నారు గతంలో హైడ్ర కమీషనర్ రంగనాథ్ చెరువు ను సందర్శించి ఇది ఈధులకుంట చెరువేనని డిక్లరే షన్ చేసినారు కానీ ఇప్పుడు హైడ్రా శాఖ ఎందుకు కోట్ల విలువైన చెరువును విస్మరించారో తెలియడం లేదు.

ఖానా మెట్ సర్వేనెంబర్ 7లో 6ఎకరాల 5గుంటలు ఇది ప్రభుత్వ భూమి అని నిధులకుంట చెరువు గా పేర్కొంటూ రెవెన్యూ అధికారులు రాతపూర్వకంగా వివరాలు ఇచ్చారు.

హైడ్రా ఏర్పాటు తర్వాత మరోసారి కబ్జానుండి కాపాడాలంటూ హైడ్రా కమీషనర్ రంగనాథ్ కి లిఖితపూర్వకంగా వినతి పత్రాలు సమర్పించారు స్థానిక ప్రజలు.దీనిపై స్పందించిన కమిషనర్ ఈదులకుంట చెరువును మూడుసార్లు స్వయంగా సందర్శించి రెవెన్యూ ఇరిగేషన్ శాఖకు చెందిన అధికారులకు చెరువు వద్దకే పిలిపించి హద్దులను నిర్ణయించాలని ఆదేశించారు.

అప్పటికి చెరువు చుట్టూ ఉన్న పెన్షన్ పరిశీలించిన ఆయన రక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు కానీ ఇప్పుడు పెద్ద పెద్ద జెసిబిలతో సెల్లార్ కొడుతూ చెరువును కనుమరుగు చేశారు. దయచేసి చెరువును కాపాడాలని కోరుతున్నాము. తక్షణమే పనులను ఆపివేయాలి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ తరపున విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టి రామకృష్ణ. సిపిఐ శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యదర్శి కె చందు యాదవ్, ఏఐటిసి మండల అధ్యక్షులు తుపాకుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదులో సాకులు చెప్పి అలసత్వం వహిస్తే సహించం

### తెలంగాణ సోయి లేని పాలకులతో తెలంగాణ అస్తిత్వానికి ప్రమాదం

### సభ్యత్వం సుసంపన్నం చేసుకొని ఆత్మవిశ్వాసం కలిగిన కార్యకర్తలకు శిక్షణతో పార్టీని పటిష్టం చేద్దాం

### మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

### రేవంత్ రెడ్డి హయాంలో రైతులు అద్వాన పరిస్థితులు, హరిగోస ఎదుర్కొంటున్నారు

### సభ్యత్వ నమోదు ఇంచార్జ్ మెట్టు శ్రీనివాస్

### వనపర్తి జిల్లా పార్టీ కార్యాలయంలో సభ్యత్వాల నమోదు సన్నాహక కార్యక్రమం



**వనపర్తి అక్షిత ప్రతినిధి:**

సభ్యత్వ నమోదులో సాకులు చెప్పి అలసత్వం వహిస్తే సహించమని, తెలంగాణ సోయి లేని పాలకులతో తెలంగాణ అస్తిత్వానికి ప్రమాదం ఉందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బిఆరెస్ పార్టీ కార్యాలయంలో సభ్యత్వాల నమోదు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతితులుగా రాష్ట్ర కార్యదర్శి,రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు, సభ్యత్వాల నమోదు ఇంచార్జ్ మెట్టు శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ లు హాజరయ్యారు. ఈ సందర్బంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ నాయకులు, కార్యకర్తలు పార్టీకి అంకితమై సభ్యత్వ నమోదు జరగాలని చెప్పారు. గతములో మన నియోజకవర్గంలో 70వేల 500 సభ్యత్వం జరిగిందని గుర్తు చేశారు. సాకులు చెప్పి సభ్యత్వ నమోదులో అలసత్వం వహిస్తే సహించమని హెచ్చరించారు. పార్టీ పట్ల విధేయత, చిత్తశుద్ధి, అంకితభావం నాయకుణ్ణి పట్ల విశ్వాసం ఉన్న కార్యకర్తలకు పార్టీ పదవులలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ప్రజా సమస్యల పట్ల స్పందించే నాయకులు నిత్యం ప్రజలలో ఉండే నాయకులే పార్టీ పదవులు వస్తాయని తెలిపారు. దుష్ప్రచారం వల్ల గత ఎన్నికలో ఓడిపోయాం, కార్యకర్తల శిక్షణనే పార్టీకి శ్రీరామరక్ష అని అన్నారు. తెలంగాణ సోయి లేనివాళ్ళు నీటి పాలకులుగా ఉండడం దురదృష్టకరమన్నారు. తెలంగాణ సోయి లేనివాళ్ల వల్ల తెలంగాణ అస్తిత్వం కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. సభ్యత్వ నమోదు సుసంపన్నం చేసుకొని ఆత్మవిశ్వాసం కలిగిన కార్యకర్తలకు శిక్షణతో పార్టీని పటిష్టం చేద్దామని సూచించారు. హామీలు విస్మరించిన నాయకులను గల్లా పట్టి నిలదీయాలని చెప్పారు. రాష్ట్ర సర్కార్ పాలన సర్కస్ లాగా కొనసాగుతుందని, పార్టీకి నమ్మక ద్రోహం చేసిన వాళ్లకు సభ్యత్వం ఇవ్వడం కుదరదని చెప్పారు. బి.ఆర్.ఎస్ పార్టీకి అనుకూలంగా ఏకపక్ష నిర్ణయం రావడం, బ్రహ్మరథం పట్టడం ఖాయమని చెప్పారు. అనంతరం సభ్యత్వ నమోదు ఇంచార్జ్ మెట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ అస్తిత్వానికి రక్షణ కవచంగా నిలిచే కార్యకర్తల సమూహంగా సభ్యత్వ నమోదు జరగాలని పిలుపునిచ్చారు. కె.సి.ఆర్ సహచరులు నిరంజన్ రెడ్డి, నిరాడంబరుడు అభివృద్ధి ప్రదాత నిరంజన్ రెడ్డి, సభ్యత్వ నమోదు 2021లో చేశామని తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ఎస్ ఐ ఆర్ ప్రారంభించింది ఈ అంశంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి హయాములో రైతులు అద్వాన పరిస్థితులు, హరిగోస ఎదుర్కొంటున్నారని తెలిపారు. రేవంత్ పోవాలి, కె.సి.ఆర్ రావాలని సూచించారు. రెండు సార్లు రైతు బంధు ఎగ్గొట్టారు, కె.సి.ఆర్ హయాములో 75లక్షల మంది రైతులకు రైతు బంధు ఇచ్చామని గుర్తు చేశారు. యూరియా కోసం రైతులు క్యూ కడుతున్నారని తెలిపారు. కె.సి.ఆర్ సకాలములో రైతు బంధు, ఉచిత కరెంట్, సకాలములో యూరియా ఇచ్చి హరిత తెలంగాణగా మార్చారని గుర్తు చేశారు. తెలంగాణను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపింది కె.సి.ఆర్ అని అన్నారు. 58 జి.ఓ తెచ్చి పేదలకు పట్టాలు ఇచ్చిన ఘనత కె.సి.ఆర్ ది అని అన్నారు. కాంగ్రెస్ హామీలు మహిళకు 2500, ఆసరా పింఛన్లు 4వేలు, దివ్యాంగులకు 6వేలు , నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు, విద్యార్థినులకు స్కూటీలు, తులం బంగారం, కె.సి.ఆర్ కిట్టు రైతు బంధు, రైతు బీమా, రైతు రుణ మాఫీ వంటి వాగ్దానాలు గాలికి వదిలేశారని మండిపడ్డారు. దళిత బంధు, మత్సకారుల చేపల పంపిణీ, గొర్రెల పంపిణీ ఆగిపోయిందని అన్నారు. ప్రతిష్టాత్మకంగా సభ్యత్వ నమోదు చేపట్టాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం నిరంతరం పని చేసే నాణ్యవంతమైన నాయకులను, కార్యకర్తలను తయారు చేయాలని సూచించారు. రాశి కంటే వాసి ముఖ్యమని అధినేత కె.సి.ఆర్ అన్నారు. సభ్యత్వ నమోదుతో సంస్థాగత నిర్మాణం పటిష్టం చెయాలనీ కోరారు. పార్టీ పట్ల విధేయత, నాయకుణ్ణి పట్ల విశ్వాసం ఉన్న కార్యకర్తలకు పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. సభ్యత్వం మొత్తం డిజిటల్ లో సాగుతుందని తెలిపారు. తెలంగాణ అస్తిత్వానికి రక్షణ కవచంగా నిలిచే విధంగా సభ్యత్వ నమోదు జరగాలని తెలిపారు. బూతు లెవల్ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, బూతు లెవల్ సభ్యులకు శిక్షణ ఇచ్చి సభ్యత్వ నమోదు జరపాలని కోరారు. సభ్యత్వ నమోదు తర్వాత సంస్థాగత ఎన్నికలు జరిపి కష్టపడి పనిచేసే నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. జూన్ 25నుంచి జూలై 25వరకు సర్ కార్యక్రమం ఉంటుందని ఈ కార్యక్రమంలో బూతు కమిటీ సభ్యులు చాలా అప్రమత్తంగా ఉండి మన సానుభూతిపరుల ఓట్లు కాపాడుకోవాలని చెప్పారు. ఓట్ల తొలగింపులు, చేర్పులు, మార్పులు , 18ఏండ్ల నిండిన యువత ఓట్ల పట్ల జాగ్రత్త వహించాలని కోరారు. ఓటర్ లిస్టులో మన ఓటు ఉందో లేదో చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, మీడియా ఇంచార్జ్ నందిమల్ల అశోక్, పట్టణ ప్రధాన కార్యదర్శి గంధం పరంజ్యోతి, జగదీశ్వర్ రెడ్డి, లక్ష్మా రెడ్డి, ఎద్దుల.కరుణ శ్రీ, కృష్ణా నాయక్, జాత్రు నాయక్, రఘుపతి రెడ్డి, బోర్ల.భీమన్న, గంధం. బాలపీరు, వెంకట్ సాగర్, మండల,పట్టణ అధ్యక్షులు మాణిక్యం, రాళ్ళ.కృష్ణయ్య, దిలీప్ రెడ్డి , వేణు యాదవ్, బి.బాలరాజు, వెంకట్ స్వామి, పెద్దింటి.వెంకటేష్, పృథ్వీ రాజ్ , కౌన్సిలర్స్ మురళీ సాగర్, శ్రీకర్ గౌడ్, భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి, ఏర్వ.అరుణ శ్రీనివాసులు, స్వాతి హరిబాబు, శంకరమ్మ, బాబు నాయక్, సూర్యవంశం.గిరి, హేమంత్ ముదిరాజ్, జోహెబ్ హుస్సేన్, చిట్యాల.రాము తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు పూర్తిగా నిర్మూలించాలి

### -జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

**నిర్మల్, అక్షిత ప్రతినిధి:**

జిల్లాలో ఇసుక అక్రమ త్రవ్వకాలు పూర్తి స్థాయిలో నిర్మూలించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

మంగళవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఇసుక రీచ్ లను గుర్తించాలన్నారు. అక్రమ ఇసుక త్రవ్వకాలని పూర్తిస్థాయిలో నివారిస్తామని చెప్పారు. కేవలం మన ఇసుక వాహనం యాప్ ద్వారానే




ఇసుక అమ్మకాలు పారదర్శకంగా జరగాలన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు జరగకుండా చూడాలన్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు చేపట్టినా, రవాణా చేసిన చట్ట ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో నిఘా ఉంచాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, భూగర్భ జల అధికారి శ్రీనివాస బాబు, డిపిఓ శ్రీనివాస్, రాయల్టీ ఇన్స్పెక్టర్ ఆనంద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం మండల సమావేశాన్ని విజయవంతం చేయండి

**వలిగొండ/అక్షిత న్యూస్:**

ఈనెల 24న ఆదివారం నిర్వహించే రెడ్డి సంఘం మండల సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షుడు గూడూరు జంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్క సుధాకర్ రెడ్డి రెడ్డి సోదరులను కోరారు. మంగళవారం వలిగొండ మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్



లో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 24న వలిగొండ మండల కేంద్రంలో సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో రెడ్డి సంఘం మండల సమావేశంలో భవిష్యత్తులో నిర్వహించే కార్యాచరణ గురించి చర్చించడం జరుగుతుందని సమావేశం విజయవంతంకై రెడ్డి సోదరులంతా కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కొమిరెల్లి సంజీవరెడ్డి, మెట్టు కొండల్ రెడ్డి, పైళ్ళ మల్లారెడ్డి కొలను రాంరెడ్డి, మన్నెం వెంకట్ రెడ్డి, సోలిపురం సంజీవరెడ్డి, పడమటి దామోదర్ రెడ్డి, యానాల సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని తోటపల్లి గ్రామం జోగు లలితమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ శ్రీ ఉప్పల వెంకటేష్ అన్న మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జోగు రమణమ్మ సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ రవీందర్ రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు ఎజాస్, పర్వతాలు, రుక్మ రెడ్డి, కేశవరెడ్డి, ఈశ్వరయ్య, వెంకటయ్య, అర్జునయ్య, లింగయ్య, పరుశురాములు, వెంకటయ్య, నాగార్జున, బంగారయ్య, సాయిలు, నరసింహ, బాలయ్య, బంగారయ్య,యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

